## అర్హతగల ప్రతి ఒక్కరికీ సంక్షేమం : మంత్రి సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-మందస : కుల, మత, వర్గాలకు అతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమం అందేలా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం మందస మండలం, భోగాపురం, పొత్తంగి పంచాయతీలలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం మరియు వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం జరిగిందని కొనియాడారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి తలుపుతట్టి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత మన ప్రభుత్వానికే దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్క ఓటు కూడా బయటకు పోకుండా అత్యధిక శాతం మెజార్టీతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, జడ్పిటిసి సవర చంద్రమ్మ, వైసిపి జిల్లా కార్యదర్శి దల్లి జానకిరావు, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున సూర్యారావు, వైస్ ఎంపీపీ సీరప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ చింతాడ గణపతి, పొత్తంగి, భోగాపురం సర్పంచులు దల్లి కిరణ్‌కుమార్‌రెడ్డి, రంజితచౌదరి, బుడార్సింగి, వీజీపురం సర్పంచులు సురేష్‌కుమార్ పాణిగ్రహి, కర్రి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను అసిస్టెంట్ కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం నీలంపేట గ్రామంలో జరుగుతున్న గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా వేతన దారులు చేస్తున్న పనులను శ్రీకాకుళం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్రమీనా స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుప్పిలి ఫణీంద్ర కుమార్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా పని జరుగు విదానం, పని ప్రదేశంలో త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, నీడ వంటి సదుపాయాలను, వేతనదారుల హాజరు పట్టిక తదితర అంశాలను ఆయన పరిశీలించారు. వేతన దారులకు ఇచ్చిన కొలతలు ప్రాప్తికి పనులు చేపట్టే విధంగా కృషిచేయాలన్నారు. పని యొక్క ఉపయోగం, వేతనదారులకు వేతనాలు అందేవిధానం, గిట్టుబాటు వేతనం వంటి అంశాలను ఉపాధిహామీ ఏపీవో అరుణకుమార్‌కు అడిగితెలుసుకున్నారు. మేట్ల ద్వారా పనులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ జేఈ జి. హరిప్రసాద్, టి. రాంబాబు, కె. కుమార్‌స్వామి, ఎస్. కసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదు : ఎంపీపీ

విశాలాంధ్ర-హిరమండలం : వైద్యం కోసం పేదవాళ్లు అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని, ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతిరావు మాస్టర్ అన్నారు. మంగళవారం మండలంలోని కల్లట సచివాలయం పరిధిలో కళ్ళట గ్రామంలోని నిర్వహించిన "జగనన్న ఆరోగ్య సురక్ష-2" కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామాన్ని ,ప్రతి ఇంటినీ జల్లెడ పడుతున్నామని, ఇంట్లో ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా.. వారిని గుర్తించి వారికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, స్పెషలిస్టు డాక్టర్ల చేతవారికి చికిత్స అందిస్తున్నాం. తర్వాత వారికి తదుపరి పరీక్షలు కూడా చేయించి, పెద్దాసుపత్రిలో వారికి అవసరమైన చికిత్సలు అందిస్తున్నాం. నయం అయ్యే దాకా ఆ పేషెంట్‌ను చేయిపట్టి నడిపిస్తామని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ గురించి, రోగికి లబ్ది చేకూర్చే వైయస్సార్ "ఆరోగ్య ఆసరా" గురించి కూడా పూర్తిస్థాయిలో అవగాహన, ఆరోగ్య శ్రీ సేవలు ఏరకంగా పొందుతారనే విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించి ఎవ్వరికీ సందేహాలు లేకుండా ప్రతి కుటుంబానికీ.. ఆరోగ్య శ్రీ సేవలు పొందిన తర్వాత సంబంధిత పేషెంటుకు అవసరమైన మందులు అందేలా, ఆమేరకు పర్యవేక్షణ ఉండేలా తగిన రీతిలో ఆరోగ్య సురక్ష ద్వారా మ్యాపింగ్ జరుగుతుందని వివరించారు. వీరికి ఎలాంటి సమస్యలేకుండా చూస్తామన్నారు. సమయానికి మందులు అందేలా, మళ్లీ అవసరమైన చెకప్‌లు చేయించేలా, అవసరమైన చికిత్స లేదా మందులు అందేలా చూస్తామని పాతపట్నం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతిరావు మాస్టారు అన్నారు.

## అంగన్వాడీల విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-పలాస: అంగన్వాడీలు ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో సమ్మెను విరమించి మంగళవారం పలాసలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కాశీబుగ్గ పాతబస్టాండ్ నుంచి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. గత 42 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు 22వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అనేక రకాల నిర్బంధం ప్రయోగించిన ప్రభుత్వం చివరికి నాయకులతో చర్చలు జరిపి అంగన్వాడీ డిమాండ్లన్నీ అంగీకరించింది. దీంతో సమ్మెను విరమించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.గణపతి, ఎఐటియుసి నాయకులు సి.హెచ్. వేణుగోపాల్, పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి పి.కుసుమ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, ఎఐసిసిటియు నాయకులు డి.శ్రీనివాస్, యూనియన్ నాయకులు బి.సునీత, మంజుల కుమారి, ఎస్.శాంతి, కె.సరస్వతి, ఎల్.జయలక్ష్మీ, పి.కళ్యాణి, బి.తులసి, ఎల్.దమయంతి, ఆర్.భవానీ, ఆర్.అప్పలనరసమ్మ, బి.చామంతి, బి.సునీత, డి.రాజేశ్వరరి పాల్గొన్నారు.

## భరతమాత ముద్దు బిడ్డ సుభాష్ చంద్రబోస్...

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని శ్రీకాకుళం నగరంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడా యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు లు మాట్లాడుతూ నేటి తరానికి సుభాష్ చంద్రబోస్ లాంటి మహాత్ముల జీవితాలు ఆదర్శం, సమాజ హితం కోసం దేశ ప్రజల కోసం యుక్త వయస్సునుండి దేశ భక్తిని నింపుకుని, వీరులను తయారుచేసి బ్రిటిష్ వారి గుండెల్లో భయాన్ని పుట్టించి దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహా పురుషుడు సుభాష్ చంద్రబోస్. అలాంటి మహా పురుషులు ప్రాణత్యాగాల వల్లనే ఈరోజు మనం స్వాతంత్ర్యం పొంది స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుగుల రాము, ఏఐవైఎఫ్ నాయకులు శివ, కిషోర్, చలపతిరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలను ప్రత్యేక పంచాయతీలు చేస్తాం

**షర్మిల నోట.. దళితవాడ పంచాయతీ మాట**

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : కాంగ్రెస్ పార్టీ ఏపిలో అధికారంలోకి వస్తే దళితవాడలను ప్రత్యేక పంచాయతీలను చేస్తామని ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు చేయాలన్న అంశాన్ని ఎజెండాగా పెడతా మన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనకి విచ్చేసిన ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలను అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర సైనిక్ కన్వీనర్ తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో ఏఐమ్ నాయకులు, సైనికులు, మహిళలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు చేయాలన్న ఏఐమ్ ఎజెండాలోని ప్రధాన డిమాండ్ ను తైక్వాండో శ్రీను ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ మేరకు ఏఐమ్ తరపున ఆమెకి వినతిపత్రాన్ని అందజేశారు. ఏఐమ్ నేతలు ఇచ్చిన వినతిని స్వీకరించిన షర్మిల సానుకూలంగా స్పందించారు. దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలుగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దళితవాడలను పంచాయతీలుగా మారిస్తే దళితుల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక దశాబ్దాలుగా దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ ఆలోచన విదానం బాగుందని, 3వేలకి పైగా ఉన్న దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు చేస్తామని హామినిచ్చారు. వినతిపత్రం సమర్పించిన సమయంలో ఏఐమ్ రాష్ట్ర సైనిక్ కన్వీనర్ తైక్వాండో శ్రీనుతో పాటు నాయకులు పురుషోత్తం రాంబాబు, పెయ్యల చంటి, సుంకి రమణ, రాజు, మల్లమ్మ, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి : జెసి ఎం.నవీన్

విశాలాంధ్ర-ఆమదాలవలస : పురపాలక సంఘ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జెసి ఎం.నవీన్ మునిసిపల్ అధికా రులకు ఆదేశించారు. మంగళవారం జగు శాస్త్రిలపేట పిఎస్ నెంబర్ 30ను పరిశీలించారు. తాగునీరు టాయిలెట్ బాత్రూంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలవద్ద ఓటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాతశాలలో టాయిలెట్లు సరిగాలేవని ఉపాధ్యాయులు జెసికి తెలియజే శారు. అలాగే గ్రామస్తులు తాగునీటి కోసం అడిగారు. ఈవిషయమై మున్సిపల్ అధి కారులను ప్రశ్నించగా పైప్ లైన్ వేసామని కాంట్రాక్టర్ మధ్యలో విడిచిపెట్టి వెళ్లిపోయారని ఏఈ సమాధానం చెప్పారు. ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామని తెలిపారు. సరైన సమయానికి ట్యాంకర్లు గ్రామానికి చేరుకోవడం లేదని పనులకు వెళ్లకుండా నీటి కోసం కాపలా కాయవలసి వస్తుందని గ్రామ స్తులు వాపోయారు. అలాగే బొడ్డేవల్లి పేట సొట్టమైన పేట పోలింగ్ కేంద్రాలను పరి శీలించాల్సి ఉన్నప్పటికీ అన్ని కేంద్రాలవద్ద వసతులు కల్పించిన తరువాత తిరిగి పరిశీలిస్తామని జెసి వెనుతిరిగారు. ఆయనతోపాటు కమిషనర్, ఏఈ, టిపిఎస్‌లు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-మెళియాపుట్టి : గొప్పిలి నుండి టెక్కలిపట్నం రహదారి పనులకు సంబంధించి మంగళవారం నాడు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోనున్న ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమపాళ్ళలోజరుగుతున్నా యన్నారు. అభివృద్ధి పథకం ద్వార మంజూరైన 2.31 కోట్ల నిధులతో పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పరిపాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, దానిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం గొప్పిలి గ్రామంలోని జగనన్న కాలనీని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటుగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నగదు చెక్కును జిల్లా ఎస్పీ అందజేత

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబానికి నగదు చెక్కును జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక అందజేశారు. శ్రీకాకుళం జిల్లా నందు ఆర్మిడ్ రిజర్వ్ పోలీస్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ, అనారోగ్యంతో మరణించిన ఆర్మ్ రిజర్వ్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ డి. కేశవరావు కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి మంజూరు కాబడిన విడో ఫండ్ మరియు ఫ్లాగ్ ఫండ్ లు కలిపి 75 వేల రూపాయలు నగదు చెక్కులను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక సదురు హెడ్ కానిస్టేబుల్ సతీమణి కృష్ణవేణి నకు అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన ప్రయోజనాలను సకాలంలో అందేటట్లు చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు. జిల్లా పోలీసుశాఖ ఎల్లప్పుడు మీ కుటుంబసభ్యులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చి సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ కార్యాలయం ఏఓ సి.హెచ్ గోపీనాథ్ ఉన్నారు.

## సజ్జలను కలిసిన వైసీపీ టిక్కెట్ ఆశావహులు లోతుగెడ్డ

విశాలాంధ్ర-కొత్తూరు... ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు, పార్టీలో కీలకమైన సజ్జల రామకృష్ణా రెడ్డిని పాతపట్నం వైసీపీ టిక్కెట్ ఆశావహులు కొత్తూరు వైస్ ఎంపీపీ, ఆ పార్టీ జిల్లా కోశాధికారి. లోతుగెడ్డ. తులసి వరప్రసాద్‌రావు మంగ్లవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిటింగ్ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతి స్థానికేతరాలు ఆమెకు కాక స్థానికులుగా ఉన్న తనకు ఈసారి పాతపట్నం వైసీపీ టికెట్ ఇవ్వాలని లోతుగెడ్డ, ఆయన అనుచరులు హైకమాండ్ నాయకులవద్ద డిమాండ్ చేస్తున్నారు. నియోజికవర్గంలో కలియ తిరుగుతున్నారు. తన టిక్కెట్ కోసం ప్రయత్నంలో భాగంగానే లోతుగెడ్డ ప్రభుత్వ సలహాదారు సజ్జలను కలిశారని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాకినాడ శ్రీఆదిత్యలో సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నగరంలోని కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 126 వ జయంతి వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బి.చక్రవర్తి నేతాజీ చిత్రపటానికి పులమాలలువేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్వి వేణుగోపాల్ మాట్లాడుతూ నేతాజీ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో పోరాటం చేశారని, అతని దేశ భక్తి సూచికంగా దేశ ప్రేమ్ దివాస్ కింద కూడా జరుపుకుంటారని విద్యార్థులు కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి.విక్రమ్, ఎన్ఎస్ఎస్ పీఓ నాగభూషణ రావు, లైబ్రేరియన్ వి.కృష్ణారావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లు తెరిచిచూస్తే కనిపిస్తుంది అభివృద్ధి

**- బాబు మాయనుంచి మేల్కొంటే తెలుస్తుంది ప్రగతి**
**- పీసీసీ చీఫ్ షర్మిలకు కృష్ణదాస్ హితవు**

విశాలాంధ్ర-అరసవల్లి : వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో అభివృద్ధి జరగలేదని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించడం విడ్డూరంగా ఉందని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూపించాలంటూ తమ పార్టీ పెద్దలు సజ్జల రామకృష్ణారెడ్డికి, వైవీ సుబ్బారెడ్డికి సవాళ్ళు విసురుతుండం విచిత్రంగా ఉందన్నారు. ఎలాంటి అభివృద్ధి జరిగిందో చూపించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఇప్పుడు ఆమె ఇచ్ఛాపురం వెళ్తున్నప్పుడు పలాసలో వైఎస్ జగన్ ప్రారంభించిన కిడ్నీ రీసెర్చ్ సెంటర్, మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి దాటుకునే వెళ్లారని, తల పక్కకి తిప్పి చూసి ఉంటే అది కనిపించి ఉండేదన్నారు. ఇక ఉద్దానంలో 700 కోట్ల రూపాయలతో సుజల స్రవంతిని ఏర్పాటుచేశారని, ఇచ్ఛాపురంలో ప్రసంగాలు చేసిన ఆమెకు అది కూడా కనిపించ లేదని అన్నారు. ఆమె టెక్కలి దాటుకునే వెళ్లారని అక్కడ సంతబొమ్మాళి మండలం మూలపేటలో పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతోందని అది కూడా ఆమెకు కనిపించలేదన్నారు. చంద్రబాబు మాయ నుంచి బయటపడితే అన్నీ బాగా కనిపిస్తాయని ఆమెకు హితవు చెప్పారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే ఈ రాష్ట్రంలో సంక్షేమం అన్ని రంగాల్లో కనిపిస్తోందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం..ఇలా అన్ని రంగాల్లో సంక్షేమం అమలవుతోందని చెప్పారు. రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఇది కూడా కనిపించలేదా? అని ప్రశ్నించారు. చెప్పుడుమాటలు వింటే ఈ అభివృద్ధి ఎలా కనిపిస్తుందన్నారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడే సమయంలో ధర్మాన కృష్ణదాస్ తో పాటు ఎంఎల్సీ నర్తు రామారావు, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్, ఇతర నాయకులు ఉన్నారు.

## రెడ్డి రాజ్యంలో బీసీలకు చోటులేదు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : రెడ్డి రాజ్యంలో బీసీలకు చోటులేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గం ఇంచార్జి గౌతు శిరీష అన్నారు.మంగళవారం మండలం బాతుపురంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ అసమర్ధపాలనలో రాష్ట్రంలో బీసీలు ఎక్కువగా నష్టపోయారని, చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు పెద్దఎత్తున లబ్ధి చేకూరిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీలకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గించి జగన్ బీసీలకు ద్రోహం చేశాడన్నారు. బీసీకి చెందిన 30 పథకాలకు పైగా వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. టీడీపీ అంటేనే బీసీల పార్టీ అన్నారు. వైసీపీ పాలనలో బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదని, కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లకు కుర్చీ కూడా లేకుండా బీసీలను అవమానపరిచారన్నారు. బీసీలంతా జగన్‌పై తిరగబడే రోజులు వచ్చాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా టీడీపీ వైపే వస్తున్నా రన్నారు. నాలుగున్నరే ళ్లలో బీసీలను ఆర్థికంగా బలహీన పరచడమే కాకుండా బీసీలపై భౌతిక దాడులకు పాల్పడిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. అప్పలరాజు హయాంలో ఆరు కొండలు కనుమరుగయ్యాయని అన్నారు. నియోజకవర్గంలో గౌతు శివాజీ హయాంలోతప్ప మంత్రి అప్పలరాజు హయాంలో అభివృద్ధి జరగలేదని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, అరసవల్లి ఉమామహేశ్వర రావు, పిరికట్ల విఠల్,కర్ని రమణ, పుచ్చ ఈశ్వరరావు, కణితి సురేష్, పోతనపల్లి సాంబ మూర్తి, బుల్లోజు శశిభూషణ, దువ్వాడ హేమబాబు చౌదరి, జయరాం చౌదరి, చిట్టిబాబు, గొరకల వసంతరావు, బత్తిన మోహనరావు, తామాడ ప్రదీప్, బత్తిన మహేష్, సింహాచలం, ఈశ్వరరావు, ప్రభాస్, పృధ్వీ, గేదల పరమేష్, మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటయోధుడు నేతాజీ చంద్రబోస్

**న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు**

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: దేశం పట్ల అపారమైన భక్తి గొప్ప ధైర్యం, సంకల్ప శక్తి ఉన్న పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు అన్నారు. నేతాజీ 127వ పురస్కరించుకుని మంగళవారం నగరంలోని గాంధీ స్మృతి వనంలో విగ్రహ దాత నక్క శంకరరావుతో కలిసి నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూనే తాజీ సుభాష్ చంద్రబోస్ తన మాతృభూమికి నిజమైన కుమారుడు, పండితుడు, దేశభక్తుడు అన్నారు. దేశానికి స్వాతంత్రం సంపాదించడమే ఏకైక లక్ష్యంగా నేతాజీ పిలుపుని అందుకుని స్వాతంత్ర ఉద్యమంలో పనిచేశారన్నారు. తన జాతి స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన అలుపెరగని కృషికి నేతాజీ అనే అత్యంత ముఖ్యమైన, అత్యంత గౌరవనీయమైన బిరుదును సంపాదించి పెట్టిందని వివరించారు. తెల్లదొరల పాలన అంతం కావడానికి ఒక్క అహింసామార్గం సరిపోదని, సాయుధపోరాటం బాట పట్టిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్కి జైఅంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గాంధీ మందిర బృందం సురంగి మోహన్‌రావు, నిక్కు అప్పన్న, జామి భీమశంకర్, నటుకుల మోహన్, పొన్నాడ రవి, కొంక్యాన వేణుగోపాలరావు, మెట్ట అనంతం బట్లు, పందిరి అప్పారావు, తర్లాడ అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాది డి.పార్ధసారథి పాల్గొన్నారు.

## వంశధార నది జలాలతోనే రైతులకు మనుగడ

**వై.ఎస్ షర్మిలకు వివరించిన విశ్రాంత డి.ఎస్.పి ఎస్‌వివి ప్రసాదరావు**



విశాలాంధ్ర-కవిటి : ఉద్దాన ప్రాంత రైతుల సాగుకు వంశధార నది జలాలు అందజేయడం ద్వారానే రైతులకు మనుగడ ఉంటుందని విశ్రాంత డి.ఎస్.పి ఎస్‌వివి ప్రసాదరావు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను ఇచ్ఛాపురంలో కలసి వంశధార నదీ జలాలపై వివరించారు. స్వాతంత్రం వచ్చిన నాటినుండి ఇప్పటివరకు రైతుల సాగుకు వంశధార నది జలాలు రాజకీయ నాయకుల హామీలకు పరిమితమైనదని తెలియజేశారు. తొలితరం నక్సలైట్ల నుండి నేటి మావోయిస్టుల వరకు పోరాడుతున్న అంశం అని అన్నారు. రైతు సమస్యల కోసం పోరాటాలు సాగించే, ప్రజా సంఘాలు ఇతరవర్గాల ప్రధాన డిమాండ్ వంశధార నది జలాల సాగునీరు అవసరమే అని తెలిపారు. సముద్రంలో వృధాగా కలిసిపోతున్న వంశధార జలాలను ఇచ్ఛాపురం జహుదా నది వరకు మళ్ళిస్తే రైతు బతుకుల్లో వెలుగులు నిండుతాయని వివరించారు. ఉద్దానంలో 1.3 లక్షల ఎకరాలకు సాగునీరు ఉద్దానంలో 1.25 లక్షల ఎకరాలకు జీడి, మామిడి, కొబ్బరి తోటలకు సంవృద్ధిగా సాగునీరందిస్తే ఈప్రాంతాన్ని సస్య శ్యామలం చెయ్యవచ్చు అని తెలిపారు. ఆర్థిక పరిపుష్టితకి వలస నివారణకు, అప్పులతో ఆత్మహత్యల నివారణకు, ప్రతి కుటుంబానికీ నిలకడ ఆదాయం సమకూర్చేందుకు, ఈ ప్రాంతంలో 80% ప్రజలు బాదరబందీ లేని జీవితాన్ని గడిపెందుకు అవకాశం కల్పించే వంశధార జలాలు మళ్ళింపు కోసం రైతులు ఉద్యమిస్తున్నారని తెలియజేశారు. వంశధార నది జలాలు ఇచ్ఛాపురంలోని బహుద నదికి అనుసంధానం కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టాలని కోరారు.

## జిల్లాలో 4.54లక్షల మందికి వైఎస్సార్ ఆసరా

**- రూ.309.77 కోట్ల లబ్ది**
**ఘనంగా వైయస్సార్ ఆసరా కార్యక్రమం**

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నదని, రాష్ట్రంలో ఏపథకం ప్రవేశపెట్టినా ఆపథకం మహిళలకే చెందేలా అమలుచేయడం చూస్తున్నా మని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. వై.ఎస్.ఆర్.ఆసరా 4విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లాలో ప్రారంభించారు. డి.బి.టి విధానంలో బటన్ నొక్కి రాష్ట్రంలోని 78,94,169 మంది పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మల ఖాతాల్లో రూ.6,419.89 కోట్ల నగదును జమచేశారు. మొత్తంగా రాష్ట్రంలో 4విడతల్లో రూ.25,571 కోట్లు అందజేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. స్థానిక బాపూజీ కళామందిర్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నవీన్, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అమ్మఒడి, విద్యా దీవెన, వసతిదీవెన, ఆసరా, చేయూతతో పాటు గృహాలను కూడా మహిళల పేరునే మంజూరు చేస్తున్న సంగతిని గుర్తుచేసారు. మహిళలకు ఇటువంటి కార్యక్రమాలు అమలుచేయడం వలన సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందనే ఉద్దేశ్యంతో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. జిల్లాలో మొత్తం నాలుగు విడతలలో కలిపి వైయస్సార్ ఆసరా కింద రూ.1239 కోట్ల లబ్ధి చేకూరిందని, జిల్లాలో నాల్గవ విడతలో 4.54లక్షల లబ్దిదారులకు రూ.309.77కోట్లు లబ్ధి పొందనున్నారని, సభ్యుల పరంగా చూస్తే జిల్లా ప్రథమస్థానంలో నిలవడం గర్వకారణమని కొనియాడారు. ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు లబ్ధిపొందడం ఆనందంగా ఉందని, ప్రభుత్వం అందిస్తున్న ఆసరా నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

నరసన్నపేట శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు అండగా నిలుస్తూ, వారిని ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల ఆర్థిక ఇబ్బందులను పాదయాత్రలో కళ్ళారా చూసి, చలించి, తన ప్రభుత్వం వచ్చిన తక్షణమే అక్క చెల్లెమ్మలను ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తాన్ని 4 విడతల్లో పొదుపు సంఘాల ఖాతాల ద్వారా నేరుగా అందిస్తానని.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే మూడు విడతలుగా చెల్లించి, నేడు నాల్గవ విడత నిధులను పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా మనం ఆర్థికంగా అభివృద్ధి చెంది మన కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ పథకంను తీసుకొని రావడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో భాగంగా వై.ఎస్.ఆర్.ఆసరా నాల్గవ విడత క్రింద 4.54 లక్షల మంది పొదుపు సంఘాల్లోని అక్క చెల్లెమ్మలకు రూ. 309.77 కోట్ల నమూన చెక్కును మహిళలకు అతిథులంతా కలసి అందజేసారు. డిఆర్డిఏ పథక సంచాలకులు డి విద్యాసాగర్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం.సూర్య కిరణ్, మెప్మా పీడీ కిరణ్ కుమార్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.కృష్ణవేణి, కాళింగ కార్పొరేషన్, పొందర, కూరాకుల కార్పొరేషన్, శ్రీశయన కార్పొరేషన్, కళింగ కోమటి ఛైర్పర్సన్లు పేరాడ తిలక్, రాజపు హైమావతి అప్పన్న, డిపి.దేవ్, అందవరపు సూరిబాబు, సుడా ఛైర్పర్సన్ కోరాడ ఆశాలత చంద్రభూషన్ గుప్తా, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లులోని పోషకాలపై ప్రభుత్వం ప్రచారం చేయాలి

**- రాష్ట్ర మహాసభ విజయవంతం చేయాలి**
**- జిల్లా కార్యదర్శి దుబ్బ కోటేశ్వరరావు**

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రకృతి పానీయమైన ఈత తాటి కల్లులో ఉన్న పోషకాలపై ప్రభుత్వం ప్రచారం చేయాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుబ్బ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీకాకుళం పట్టణంలో గల బలగలో గల శ్రీశయన సంఘం భవనంలో గీత కార్మికుల జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. ప్రాచీన కాలం నుంచి సాంప్రదాయకమైన కల్లుగీత వృత్తిని కల్లులో ఉన్న పోషకాలపై ప్రభుత్వం అధ్యయనం చేసి ప్రచారం చేయాలని అన్నారు. కల్లుగీత కార్మిక కుటుంబా లకు ఉపాధి కల్పిస్తున్న కళ్ళుగీత వృత్తిని ప్రభుత్వం విస్మరించడం తగదన్నారు. కల్లుగీత వృత్తిని ఆధునికరించి అభివృద్ధిచేసి తాటి పరిశ్రమలు నెలకొల్పి గీత కార్మికుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాదాపు 70 సంవత్సరాలుగా గీత కార్మికుల హక్కుల కోసం వృత్తి రక్షణ సామాజిక భద్రత కోసం కల్లుగీత కార్మిక సంఘం అనేక ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. వృత్తి రక్షణ సామాజిక భద్రత కోసం చేపట్టబోయే రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరారు.జనవరి 30, 31వ తేదీన తణుకులో జరగబోయే ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం మహాసభలో కల్లుగీత వృత్తిని విస్మరించడంపట్ల ప్రభుత్వ చర్యలను ఎండగడతామన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు కోట అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని గీత వృత్తిని వారి బ్రతుకులపై ప్రభుత్వం దెబ్బ కొట్టిందని ఆవేదన చెందారు. సహాయ కార్యదర్శి బంటుపల్లి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొండు రాజారావు బెవర వీరస్వామి లొట్టి అప్పన్న పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# రైతు దగాకోరు ప్రభుత్వం వైఎస్ఆర్ పార్టీ

- కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు చిగురపాటి కుమారస్వామి

విశాలాంధ్ర-అరసవల్లి: వైఎస్ఆర్ ప్రభుత్వం రైతాంగాన్ని నిలువునా మోసం చేసింది. రైతుదగాకోరు ప్రభుత్వంగా నిలిచింది. అధికారం కోసం పాద యాత్ర చేస్తూ.. ఈ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాను అని మాట ఇచ్చి చివరకి 5ఏళ్ల అధికారం పూర్తి కావస్తున్నా ప్రాజెక్టులు పూర్తి కాదు కదా.. కనీసం మరమ్మతులకు నోచుకోని దుస్తితి నెలకొని ఉంది అని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురపాటి కుమారస్వామి దుయ్యబట్టారు. జిల్లాలో సాగునీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని నిరసిస్తూ వంశధార సర్కిల్ కార్యాలయం వద్ద మంగళ వారం ఉదయం 11 గంటల ప్రాంతంలో శ్రీకాకుళం జిల్లా కిసాన్మోర్చ శాఖ అధ్వర్యంలో నిరసనలు, దర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ ప్రభుత్వం జిల్లా రైతాంగాన్ని మోసం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రలో శ్రీకాకుళం జిల్లా సస్యశ్యామలం చేసి, అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామని హామీఇచ్చి మాయమాటలు చెప్పారని తెలిపారు. గత నాలుగున్నరేళ్లలో వంశధాన ప్రాజెక్టును పూర్తిచేయలేకపోయారు. కనీసం పంటకాలువల్లో పూడికలు తీసేందుకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంతో జిల్లాలో సగం ఆయకట్టుకు సాగునీరందించ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్బీకే సెంటర్లు రైతు భరోసా కేంద్రాలు కాదు. రైతును దోచేసే కేంద్రాలు అని దుయ్యబట్టారు. పండిన పంటను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారు. మద్యలో దళారులను పెట్టారని, తేమశాతం పేరుతో పదిశాతం ధాన్యాన్ని రైతులనుంచి లాక్కొంటున్నారని ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాడతామని హెచ్చరించారు. అలాగే శ్రీకాకుళం జిల్లా భాజపా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు జగన్మోహన్రెడ్డికి చీమకుట్టినట్లు అనిపించడంలేదన్నారు. వంశధార ఫేజ్ 2, స్టేజ్-2 కింద 9సంవత్సరాల క్రితం ప్రారంభమైన వంశధార రిజర్వాయర్ నేటికీ పూర్తికాలేదని తెలిపారు. గొట్టాబ్యారేజీ ఎడమకాలువ పూర్తిగా పూడుకుపోయింది. వాటిపై ఉన్న స్ట్రక్చర్లు, కట్టడాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, గొట్టా బ్యారేజీ దిగువన రాతి కట్టడం కొట్టుకుపోయిందని వివరించారు. వీటిపై ప్రభుత్వం నేటికీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం రైతాంగంపై ప్రభుత్వానికి ఉన్న అక్కసును తెలుసుజేస్తుందని బిర్లంగి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ

కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాకలపాటి రవిరాజ, రాష్ట్ర కార్యదర్శి సేహెచ్ గోవింద, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.లక్ష్మణరావు, జిల్లా ఇన్చార్జి కె. వి. రమణ, ఉపాధ్యక్షులు ఉప్పాడ శ్యామలరావు, అమర చిరంజీవి, భాజపా రాష్ట్ర నాయకులు పైడి వేణుగోపాలం, పూడి తిరుపతిరావు, అట్టాడ రవిబాబ్జి, ఉపాధ్యక్షుడు పాతిన గడ్డయ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు చింతపల్లి దుర్గారావు గాంధీ, సలాన రాఘవరావు, జిల్లా అధికార ప్రతినిధి ఇప్పిలి సీతరాజు, వన సోమేశ్వరరావు, పేడాడ సూర్యకుమారి, జిల్లా కోశాధికారి చిగిలి పల్లి రాజేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సింగిపురపు వెంకటరమణ, ఆర్. టీ.ఐ జిల్లా కన్వీనర్ గురుగుబెల్లి వెంకటరావు మండల అధ్యక్షులు చింతాడ అప్పారు, పూజారి చెల్లయ్య, కొప్పల రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-పోలాకి : ఆరోగ్యం పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గుప్పెడుపేట వైద్యాధికారి రత్నరాజు అన్నారు. మంగళవారం ప్రియాగ్రహారం సచివాలయ ప్రాంగణ పరిధిలో జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరం లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం పట్ల పెద్దఎత్తున కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన ఆరోగ్య శిబిరంలో పలువురి రోగులను పరీక్షించి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళ్ల ను పరీక్షించి తగు జాగ్రత్తలను తీసుకోవాలనిఅన్నారు. అనంతరం పరీక్షించిన కళ్ళకు కళ్లద్దాలను పంపిణీ చేసి మెరుగైన ఆరోగ్యం పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు బి రామకృష్ణ రవి మోహన్ ఏఎన్ఎంలు శాంతి కుమారి ఎల్టి రూపవతి ఎంఎల్ హెచ్పిలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఓటర్ తుది జాబితా

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాలు మరియు జిల్లా కలెక్టరు సూచనల మేరకు తుది ఓటరు జాబితా ను ఆమదాలవలస నియోజక వర్గంలో గల మొత్తం 259 కేంద్రాల వద్ద మరియు తహశీల్దార్ కార్యాలయం, ఆమదాలవలస, పొందూరు, సరుబుజ్జిలి, బూర్జ నందు ప్రచురించినట్లు నియోజకవర్గ ఎలక్షన్ డ్యూటీ మురళీధర్ నాయక్ ప్రకటించారు. తుది ఓటరు జాబితా ప్రకారం ఆమదాలవలస మండలం-65,636, పొందూరు. మండలం 64,317, సరుబుజ్జిలి -28,097, బూర్జ-34,510 మొత్తం నియోజక వర్గం -1,92,560 ఓటర్లు కలిగి వున్నారు. అలాగే నియోజక వర్గం లో మొత్తం సర్వీస్ ఓటర్ -2207, 18సం. నుండి 19 సం. మధ్య వున్న ఓటర్లు-3648, 80సం దాటిన ఓటర్లు-3062, అంగవైకల్యంగల ఓటర్లు -2190 కలిగి వున్నారు. ముసాయిదా ఓటర్ ప్రచురించిన పిదప మొత్తం -6554 ఓట్లు చేర్పించడ మైనదని, అలాగే మొత్తం -3114 ఓట్లు తొలగింపు జరిగినది, అలాగే మొత్తం 2961 ఓట్లు సవరణ జరిగినది. తమ తమ ఓట్లు తనిఖీ నిమిత్తం తుది ఓటరు జాబితా ను అన్ని పోలింగ్ కేంద్రం వద్ద లభ్యముగా వున్నది అని వివరించారు. అందరు బిఎల్ఓలు వద్ద మరియు అని తహశీల్దార్ కార్యాలయం నందు కూడా లభ్యంగా వున్నది. కావున ఓటర్లు కార్యాలయం సమయంలో వచ్చి తనిఖీ చేసుకోవచ్చని ఓటరు నమోదు అధికారి సిహెచ్ రంగయ్య మరియు సహాయ ఓటరు నమోదు అధికారి ఏస్. గణపతిరావు తెలిపారు.

# పేదవాడు బ్రతకాలంటే చంద్రబాబు సీఎం కావాలి

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: పేదవాడు హాయిగా బ్రతకాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోగల కురుడు పంచాయతీ యరకన్న పేట, బావాజీపేట, రామయ్యపేట, మెండపేట మరియు పొన్నానపేట గ్రామాలో ఆయన మంగళవారం పర్యాటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది , వచ్చిన వెంటనే ప్రజలకు సంక్షేమ పథకాలుతో పాటు గ్రామాల అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు టిడిపికి ఓటు వేసి వైకాపాను చిత్తుగా ఓడించాలని ఆయన ప్రజలకు కోరారు. జగన్ ముఖ్యమంత్రి అయన తరువాత పేదవారితో పాటు అన్ని వర్గాలకు చెందిన వారు ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారని ఈ సైకో సీఎంను గద్దె దించితే తప్ప మనం బాగుపడమని ఆయన ప్రజలకు వివరించారు. వైకాపా నాయకులు ఎన్నికలు ముందు గ్రామాలకు వచ్చి చేతకాని, అబద్దపు మాటలు చెప్పి ఓటువేయమని అడుగుతారని వారి మాటలను ఎవ్వరు నమ్మవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టిడిపి నాయకులు వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, తర్ర రామక్రిష్ణ, గొండు లక్ష్మణరావు, పూజారి శైలజ, బాడాన రమణమ్మ, వాన లక్ష్మి, బెండి అన్నపూర్ణ, నాళ్ల అదినారాయణ, బోర నాగభూషణరావు, నర్సింగరావు, నంబాళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరాతో ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర-మందస: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన ఆసరా పథకంతో మహిళలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని ఎపిఎం గొడబ ప్రసాదరావు అన్నారు. మంగళవారం అంబుగాం ఆర్బికె వద్ద డ్వాక్రా మహిళలు ఆసరా లాంచింగ్ కార్యక్రమాన్ని తిలకించారు. మండలంలో 1557 సంఘాల్లో 16638 సభ్యులకు 36,65,36,948 కోట్ల రూపాయలు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వివోఏ చండమ్మ, ఆసరా లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఒడిస్సా కళాకారుల సమ్మేళన

విశాలాంధ్ర-మందస : మండలం బుడారిసింగిలో శ్రీరామమందిరంలో ఒడియా కళాకారుల సమ్మేళనం నిర్వహించారు. ఆంధ్రా ప్రాంతంలో ఉన్న ఒడియా కళాకారులతో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శనలిచ్చిన కళాకారులు ఈశ్వర పాత్రో, సాహు, ఖగేశ్వర గౌడ్లను సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంతి డిఎస్పి సమల్ల ప్రసాదరావు, డాక్టర్ తిరుపతి సాహు, డాక్టర్ కుమార్ నాయిక్, మార్పు వెంకటేశం, రమేష్ సహని, సర్పంచ్ గౌడ నల్ల నీలకంఠం పాల్గొన్నారు.

# సామంత సామాజిక వర్గ అభివృద్ధికి తన వంతు కృషి

- విశ్రాంత డి.ఎస్.పి ఎస్ వి వి ప్రసాద్ రావు

విశాలాంధ్ర -కవిటి : సామంత సామాజిక వర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని విశ్రాంత డిఎస్పి ఎస్వివి ప్రసాద్రావు తెలిపారు. ఈమేరకు మంగళవారం మండలంలోని రాజపురం పంచాయితి తొత్తిడిపుట్టుగ గ్రామంలో 16 గ్రామాల సామంత కుల సేవా సంఘ నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన సామంత కలం అభివృద్ధికి తమ సహాయ,సహకారాలు అందిస్తానని తెలిపారు. విద్య, వైద్యం,ఉపాది కల్పనకు తమ సహాయం ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.గ్రామంలో త్రాగునీరు, రహదారులు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిక్కల ప్రకాష్,16 గ్రామాల కుల సంఘం నాయకులు శంక.సునీల్ కుమార్, గణేష్, నరేన్, లక్ష్మణరావు, డిల్లేసు, లోకనాథం, కృష్ణ, వెంకటేష్, వాసు, భువనాధ్, సుందర్రావు, తరిణి, అర్జున్, అధికసంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్‌చంద్రబోస్ ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలి

విశాలాంధ్ర-మందస: సుభాష్ చంద్రబోస్ ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని కొత్తపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు అన్నారు. మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు పాఠశాల అవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు, పోరాటాలు గురించి వివరించారు. కార్యక్రమంలో కిరణ్‌కుమార్, జి.భీమారావు, పి.లక్ష్మణరావు, అబ్రహం, పి.రాంబాబు, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి.రమేష్‌లు పాల్గొన్నారు.

# థర్మల్ పోరాట నేత శరత్‌చంద్రుడు మృతి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేటలో థర్మల్ విద్యుత్ కర్మాగారం ఏర్పాటుకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన నాయకుడు బారువకు చెందిన మాజీ సర్పంచ్ మడే శరత్ చంద్రుడు (70) మంగళవారం వేకువజామున అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో బారువ గ్రామంలో విషాదం నెలకొంది. బారువ మేజర్ పంచాయతీకి ఆయన మూడుసార్లు సర్పంచ్‌గా పని చేశారు. 2005 నుంచి సోంపేట థర్మల్ వ్యతిరేక పోరాటంలో చురుగ్గా పాల్గొని పర్యావరణ పరిరక్షణ సంఘంలో క్రియాశీలక పాత్ర పోషించి ఉద్యమాన్ని కొనసాగించడంలో తనదైన ముద్ర వేశారు. ఉద్యమంలో విద్యావంతుడు, సౌమ్యుడిగా ఉన్నప్పటికి ప్రజలను చైతన్యపర్చడంలో ఉద్యమాన్ని ముందుకు నడపడంలో శరత్‌చంద్రుడు కీలకపాత్ర పోషించారు. ఆయనకు భార్యతో పాటు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. మరణవార్త తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, పర్యావరణ పరిరక్షణ సంఘం నాయకులు శరత్ ఇంటి వద్దకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. శరత్‌చంద్రుడు అంతిమ సంస్కారంలో పాల్గొన్నారు.

# వలసలు నివారణకు కృషి : సర్పంచ్ నారాయణస్వామి

విశాలాంధ్ర-కవిటి : గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి అన్నారు.ఈ మేరకు మంగళ వారం మండలంలోని బెజ్జిపుట్టుగ నుండి బొగిడియాపుట్టుగ వరకు ఆర్ సి పి పనుల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను సర్పంచ్ ఎస్పీ నారాయణ స్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం నారాయణస్వామి మాట్లాడుతూ 80 మంది వేతన దారులతో 7 లక్షల రూపాయలతో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పీవీఎస్ రాంబాబు, పి జానకి రామయ్య, ఎస్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ సర్వేశ్వరరావు, ఉపాధి హామీ వేతనదారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశం

విశాలాంధ్ర -సంతబొమ్మాళి... తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రానున్న సార్వత్రిక ఎన్నికలకు పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని సంతబొమ్మాళి మండలము తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. మంగళవారం లక్కివలస, కొల్లిపాడు, రుంకుహనుమంతుపురం పంచాయతీల లో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు చిదపాన దర్మార్జునరెడ్డి, సూరాడ ధనరాజు, సూరాడ భీమారావు, ఎన్ని గౌరి నాయుడు, టంకాల రామారావు, ఎన్ని ఢీల్లేశ్వర రావు, ఎన్ని శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో తీరప్రాంత గ్రామాలు అభివృద్ధి జరిగాయని, ప్రతి గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అట్టాడ రాంప్రసాద్, శవ్వాన ప్రసాదరావు, ఆరింగి వసంతరావు, పంగ అసిరి నాయుడు, చింతాడ భీమారావు, హైదరాబాద్ అప్పన్న, బుజ్జి, ఢిల్లీ, తాతయ్య, శ్రీరంగం ఎర్రయ్య పిట్ట రాజులు తోపాటు, పలువు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి టీడీపీకే సాధ్యం

విశాలాంధ్ర-పలాస : రాష్ట్రాభివృద్ధి చెందాలంటే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమవుతుందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠలరావు అన్నారు. మండలం రెంటికోట, లొత్తూరు, కంబ్రగడ గ్రామాల్లో మంగళవారం పల్లె పల్లెకు టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే వలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 1వ వార్డు మొగిలిపాడులో రాష్ట్ర బి.సి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అందరు కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుత్తుం లక్ష్మణరావు, కె.నర్సింహులు, నాబిల్లి శ్రీను, శివాజీ, కుమ్మరి ఆత్మరావులు, దువ్వాడ సంతోష్, తమ్మినేని గంగారాం, దువ్వాడ హర్ష, కద్దల నాగేశ్వరరావు, సవర సోమేష్, నానిలు పాల్గొన్నారు

# మేలైన యాజమాన్యంతో అధిక రాగి దిగుబడి

విశాలాంధ్ర-సోంపేట : గులి రాగి సాగు పద్ధతి ద్వారా మేలైన యాజమాన్యం చేపట్టి రాగి పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహన్ రావు పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తితో కలిసి ఈ మండలం కొర్లాం, నూకలూరు గ్రామాలకు చెందిన అభ్యుదయ రైతులు పెద్దింటి ఢిల్లీరావు, నూకల పున్నయ్య వ్యవసాయ క్షేత్రాల్లో గులి రాగి సాగు పద్ధతి మెలకువలను మంగళవారం వివరించారు. ఈ పద్ధతిలో 15 రోజుల నారును మొక్కల మధ్య అడుగు దూరం పాటించి నాటుకోవాలని అన్నారు. నాటిన 15 రోజుల తర్వాత ఉత్తర దక్షిణ, తూర్పు పడమర దిశలుగా రెండుసార్లు దంతి తోలాలని సూచించారు. అనంతరం గొప్పి చేయాలని అన్నారు. సేంద్రీయ ఎరువు జీవామృతం వినియోగించాలని సూచించారు. దీని వలన పిలకలు సంఖ్య పెరిగి అధికదిగుబడి సాధ్యమవుతుందని అన్నారు.

# బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడు చంద్రబోస్

విశాలాంధ్ర- సంతబొమ్మాళి... బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదురించిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని దండుగోపాలపూరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య అన్నారు. సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సదర్భంగా మంగళవారం ఈ పాటశాలతో పాటు సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో ఆయా గ్రంథాలయాల శాఖాధికారులు కె.కృష్ణారావు, బి.రూపవతిలు సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు బోస్ జీవితచరిత్రపై వకృత్వపు పోటీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, క్రిష్ణవేణి, సిఆర్పి గిరి, రోజా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శివరామపురంలో మంచినీటి బోరు ఏర్పాటు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మేజర్ పంచాయతీలో గల శివరాంపురం గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని స్థానిక ప్రజలు తెలియ జేయడంతో ఆ గ్రామంలో నూతనంగా మంచినీటి బోరు సమకూర్చడం జరిగిందని జరిగిందని సర్పంచ్ కలింగ పట్నం లక్ష్మీ అప్పారావు తెలిపారు. గత కొంతకాలం నుంచి శివరాంపురం గ్రామస్తులు త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారని త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని స్థానిక వార్డు సభ్యులు లింగరాజు సైతం తెలియజేశారని ఈ మేరకు నూతనంగా బోరు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య లేకుండా పనులు చేయించామని సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ తో పాటు స్థానిక వార్డు సభ్యులు, తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు రక్ష అని బాతుపురం సర్పంచ్ బత్తినీ సృజన అన్నారు.మంగళవారం పెదవంక ప్రాథమిక పాఠశాల అవరణాలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలు ను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 230 మంది రోగులకు ఉచితంగా బీపీ షుగర్ ఈసీజీ కిడ్నీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అక్కుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జుత్తు చిన్ని,ఈఓపీర్డి తిరుమల రావు,వైఎస్సార్సీపీ మండల నాయకులు బత్తిని లక్ష్మీనారాయణ,వైద్య సిబ్బంది కృష్ణవేణి,భాస్కర్ రావు,వీర్రాజు, పాపారావు, ఏఎన్మ్‌లు ఆశ కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రణస్థలం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం రణస్థలం మండలం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల నడుమ కేక్ కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామా మల్లిక్‌నాయుడు జరుపుకొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నూతనోత్సవంతో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం రావడం తథ్యమన్నారు. చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, వచ్చే నెలలోనే ఎన్నికల నోటిఫికేషన్ రానున్న తరుణంలో ప్రతి ఒక్కరూ భాధ్యతగా పనిచేసి ఎచ్చెర్లలో మళ్ళీ తెదాపా జెండా ఎగిరెలా నాయకులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, ఇతర మండల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రాలో సత్తా చాటాలి : ఎంపీపీ డాక్టర్ దాసు



విశాలాంధ్ర-సోంపేట : ఆడుదాం ఆంధ్రా పోటీల్లో సోంపేట క్రీడాకారులు తమ సత్తా చాటాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, ఎంపీడీఓ బి.వెంకటరమణ పిలుపునిచ్చారు. నియోజకవర్గ క్రీడాపోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కిట్లును, జెర్సీలను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతలో దాగియున్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ధృడమైన సంకల్పంతో మంచి పోటీతత్వం ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో శిలగాన భాస్కరరావు, పొడుగు కామేష్, మాధవరావు, ఈశ్వరరావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఎచ్చర్ల : మండలం లోని పొన్నాడ పంచాయతీ మొదటి పేట గ్రామానికి చెందిన రీసు అప్పన్న 50 అనే వ్యక్తి మనస్థాపనతో మంగళవారం తన ఇంట్లోనే ఫ్యాన్ హుక్కుకు ఉరిపోసుకుని మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఎచల పోలీసులు తెలివిన వివరాల ప్రకారం అప్పన్న 2022 జనవరి 29వ తేదీన తన భార్య అప్పమ్మ అక్క చెల్లిబోయిన రాజులను మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి హతమార్చాడు ఆ సంఘటనలో ఈయన కూడా తనకు తాను కత్తితో పొడుచుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడి ఆ తర్వాత కొన్నాళ్లకు కోలుకున్నాడు. ఆ తర్వాత ఈయనను తల్లిదండ్రులు కుమారులు అన్నదమ్ములు దూరం పెట్టడంతో ఒంటరి జీవితాన్ని కొనసాగిస్తున్నాడు ఈ క్రమంలో ఆనాటి జంట హత్య కేసు కు సంబంధించి కోర్టులో విచారణకు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురై మద్యం మత్తులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఇద్దరు కుమారులు కాగా ఇద్దరు కూడా దూర ప్రాంతాల్లో ఉంటున్నారు ఈ మేరకు ఎస్ఐవి సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మబగాంలో నేడు ఆసరా కార్యక్రమం

విశాలాంధ్ర-పోలాకి: ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా సహకరిస్తున్న ఆసరా కార్యక్రమం నేడు మబగాంలో జరుగుతున్నట్లు వెలుగు పథకం అధికారి రాజారావు తెలిపారు. మంగళవారం విశాలాంధ్రతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగో విడతగా ఆసరా పథకం కొనసాగించినట్లు చెప్పారు. కార్యక్రమం అనంతరం మహిళలకు చెక్కులు పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. కావున మండలంలో గల డ్వాక్రా మహిళలు కార్యక్రమం కి హాజరు కావలసిందిగా అయన కోరారు.

# పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్‌కు ప్రత్యేక కౌంటర్

విశాలాంధ్ర-ఆమదాలవలస: రిటైర్డ్ పెన్షనర్ల వయో భారాన్ని దృష్టిలో ఉంచుకొని ఎస్ టి ఓ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి వృద్ధులకు పెన్షనర్లకు ఊరట కలిగించారు. కార్యాలయ హిందీ భాగంలో ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద లైఫ్ సర్టిఫికేట్ స్వీకరణ రిజిస్ట్రే షన్ జరుగుతుంది. ఫిబ్రవరి 29వ తేదీ లోగా పెన్షనర్లు అందరూ ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని సంఘ ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్ధన రావు కోశాధికారి హెచ్ వి సత్యనారాయణ తెలిపారు. సంఘం వినతి మేరకు పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్స్ కొరకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినందుకు ఎస్ టి ఓ సువర్ణ రాజు కు సంఘం తరవున ధన్యవా దాలు తెలిపారు.

విశాలాంధ్ర



# సాయుధపోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్

**విశాలాంధ్ర-కవిటి:** సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమి కొట్టవచ్చునని నమ్మి అది ఆచరణలో పెట్టిన ఘనుడు సుభాష్ చంద్రబోస్ అని సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని బెజ్జిపుట్టుగ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి విగ్రహ దాత పి వి ఎస్ రాంబాబు చేతులమీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముందుగా సర్పంచ్ నారాయణస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ గాంధీజీ యొక్క అహింసా వాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని పోరుబాట కూడా ముఖ్యమని సుభాష్ చంద్రబోస్ భావించారని అన్నారు. బోస్ మరణం నేటికీ మిస్టరీ గానే మిగిలి ఉందని అన్నారు. సుభాష్ చంద్రబోస్ పోరాటానికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని పరాక్రమ దివస్‌గా ప్రకటించింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి సభ్యులు పొందల కృష్ణారావు, గ్రామస్తులు బార్ల జగన్నాథం, బొర్రా నరసింహమూర్తి, పొందల జానకి రామయ్య,రామారావు, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జగతిలో... మండలంలోని జగతి గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాదరావు,హెడ్మాస్టర్ ఎంవి రమణ మూర్తి చేతుల మీదుగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కవిటి లో... మండల కేంద్రంలోని స్థానిక ఎస్వీజే విద్యాసంస్థల ఆవరణంలో ఏస్ వి జే,ఎన్ ఎస్ ఎస్ డిగ్రీ యూనిట్ 1,2 ఎస్ వి జే జూనియర్ కాలేజీ యూనిట్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్ర బోస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుభాష్ బోస్ చిత్ర పటానికి పూలతో అలంకరణ చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ జోష్ కుమార్, భీమరావు,ఎన్ ఎస్ ఎస్, పీ ఓ లు భాస్కరరావు,మహేష్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్ద ఎర్ర గోవింద పుట్టుగలో... మండలంలోని పెద్ద ఎర్ర గోవిందపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దేవదాస్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు దేవదాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ కోర్సులకు ఏఐసిటిఈ గుర్తింపు నిబంధనలు విరమించుకోవాలి

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల :** యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలలో సాంకేతిక కోర్సులకు ఏఐసిటిఈ గుర్తింపు పొందాలన్న నిబంధనలను విరమించుకోవా లని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, డైరెక్టర్స్, ప్రిన్సిపాల్స్ డిమాండ్ చేశారు. నెల రోజుల క్రితం రాష్ట్ర ఉన్నత విద్యామండలి ద్వారా డిగ్రీ కళాశాలల మేనేజమ్మెంట్ అసోసియేషన్ పిలుపు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పొన్నాన జయరాం, కార్యదర్శి కోట మురళీధర్, కోశాధికారి బింగి చిట్టిబాబు మాట్లాడుతూ యుజిసి నిబంధన మేరకు డిగ్రీ కళాశాలలు వర్సిటీ పర్యవేక్షణలో నడుస్తున్నాయని చెప్పారు అనుమతులు తీసుకోవాలని అనడం సరికాదన్నారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచి బిబిఏ, బిసిఏ, బిఎంఎస్ కోర్సులకు ఏఐసీటి అనుమతి పొందాలంటే ఇంజనీరింగ్ కళాశాల ప్రమాణాలు పాటించాల్సి ఉంటుందన్నారు. ఏఐసిటిఈ నిబంధనలు తప్పనిసరి అయితే డిగ్రీ కళాశాలలోనే సాంకేతిక కోర్సులను మూసుకో వాల్సిందేనని అన్నారు. ఇప్పటికే చాలీచాలని ఫీజులతో ఇబ్బందులు పడుతుంటే తగదునమ్మా... అంటూ కొత్త నిబంధనలు తీసుకురావడం సరికాదన్నారు. ఇలాంటి నిబంధన వల్ల డిగ్రీ కళాశాలపై వర్సిటీల పరివేక్షణ తగ్గి భవిష్యత్తులో వర్సిటీలు మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు అనంతరం వీరంతా బి ఆర్ ఏ యు వి సి ప్రొఫెసర్ కె.ఆర్ రజిని కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు పి పాపారావు, ఎం మోహనరావు, టి లక్ష్మీపతి ఎం నరసింహ రావు, ఎస్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ విజేత శ్రీరాంపురం

**విశాలాంధ్ర-సోంపేట/కంచిలి :** కంచిలి మండలం బూరగాం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో శ్రీరాంపురం జట్టు ప్రథమస్థానం సాధించింది. నర్తుపుట్టుగ జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. బహుమతి ప్రధాన కార్యక్రమం ప్రముఖ గణిత అవధాని మద్దు తిరుపతిరావు అధ్యక్షతన మంగళవారం బూరగాంలో నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించి అధ్యక్షుడు తిరుపతిరావు, సర్పంచ్ ప్రతినిధి కె.అప్పారావు మాట్లాడారు. శారీరకంగా, మానసికంగా యువతను ఉత్సాహ పరిచేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. ఇటువంటి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని వారిలో దాగియున్న ప్రతిభను వెలికి తీయాలని పేర్కొన్నారు. 30జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కప్పు గోపినాథ్, సర్వేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఢిల్లీరావు, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-టెక్కలి:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ ఆధ్వర్యంలో ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, ఆయన త్యాగాలను గుర్తుచేసుకుంటూ మంగళవారం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జనసేన నాయకులు గవరయ్య, కుమారస్వామి, రమణ,మౌళి, విశ్వనాథం, సంజీవ్, శాంతారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ శాంతానంద స్వామి మృతి

విశాలాంధ్ర-జలుమూరు: మండలం టెక్కలపాడు రామకృష్ణ ఆశ్రమంలో భగవాన్ శ్రీ శాంతానంద స్వామి మంగళవారం ఉదయం మృతి చెందారు. ఈయన గత కొన్ని సంవత్సరాలుగా హిందూ మత ప్రచారాన్ని భుజాలకి ఎత్తుకున్నారు. హిందూ మత గొప్పతనాన్ని ప్రజలకి చాటి చెప్పారు. ఈయన మృతికి పలువురు ప్రముఖులు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దకే డాక్టర్

**విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు:** మండలం అలుదు పంచాయతీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సారవకోట మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వద్దకే డాక్టర్లు వచ్చారన్నారు. అనారోగ్యంగా ఉన్న వారిని గుర్తించి ఖరీదైన వైద్యం కూడా అందిస్తారన్నారు. అవసరమగు వారికి ఉచిత ఆపరేషన్లతో పాటు ఉచిత మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సోషల్ ఆడిట్‌పై విజిలెన్స్ తనిఖీ

**విశాలాంధ్ర-అమదాలవలస:** ఉపాధి హామీ పనులలో జరిగిన అవకతవకలపై సోషల్ ఆడిట్లో నిజాలు నిగ్గు తేల్చారు. అయితే సోషల్ ఆడిట్ పనులు జరిగిన 9 నెలల తరువాత జరుగుతుందని, ఆ సమయంలో తీసుకున్న కొలతలు ఒక్కో పిట్ లో 15 నుంచి 30 శాతం వరకు సిల్ట్ చేరుతుంద ని దానికి సంబంధించి ఆడిట్లో చూపిన రిక వరీలను తగ్గించేందుకు జిల్లా విజిలెన్స్ అధి కారి ఆ మొత్తాలను సవరించే పనిలో వ్యక్తిగ త సమాచారం సేకరించినందుకు జిల్లా విజి లెన్స్ అధికారి బి లవర్ రాజు ఆముదాలవల స ఉపాధి కల్పనా కార్యాలయాన్ని మంగళ వారం పరిశీలించారు. ఇందులో ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన తప్పిదాలపై కూడా విచారణ జరిపారు. అందులో ఇరు వురు ఇతర మండలాలకు ఓసి సుశీల మాత్రం ఇక్కడే పని చేస్తున్నారు. గత ఏడాది సోషల్ ఆడిట్ సమయంలో కూడా కంప్యూట ర్ ఆపరేటర్లు ద్వారా తప్పులు దొర్లయని స్వ యానా పీడీ సమక్షంలో ఆడిట్ అధికారులు వెల్లడించారు. అలాగే ఆరుగురు టెక్నికల్ అసిస్టెంట్లకు కూడా రికవరీ తాఖీదులు అందాయి. మునగవలస, వెదుళ్ళ వలస, దూసి, తోటాడ, అక్కివరం, రామచంద్రపురం ఫీల్డ్ అసిస్టెంట్లు ఆరుగురు పైన కూడా లక్షల్లో రికవరీ చూపిస్తూ అధికారులు నివేదికలు అందించారు ఆడిట్ అధికారులు నివేదికలు అందించారు. ఆడిట్ చేస్తున్న సమయంలో ఈసీ రాము కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్ల సహాయంతో తనిఖీ అధికారులకు ప్రలో భాలకు గురి చేసినట్లు అప్పట్లో బహిర్గ తమైంది. లక్షల్లో రికవరీ ఉన్నప్పటికీ కేవలం 3718 రూపాయలు మాత్రమే రికవరీ చేయ డం వెనుక ఆడిట్ అధికారులు అవమానించ డమేనని తెలుస్తుంది. సాంకేతిక కారణాల వల్ల ఇటువంటి సమస్యలు తలెత్తుతు న్నా యని విజిలెన్స్ అధికారులు వెల్లడించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఆరుగురుని వ్యక్తిగతంగా పిడి వద్ద హాజరై వివరణ ఇచ్చుకోవాలని వారికి నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో టీఏలు సిబ్బంది పాల్గొన్నారు.